వృథాగా రహదారిపైకి చేరిన భగీరథ నీరు

భగీరథ నీరు వృథా..

బయ్యారం, అక్టోబర్ 27 : మండల కేంద్రంలోని ఎస్‌బీఐ ఏటీఎం వద్ద మిషన్ భగీరథ నీరు వృథాగా పోతున్నది. పది రోజుల క్రితం భగీరథ పైపులైన్‌కు రంధ్రం పడడంతో మరమ్మతు పనులు చేసేందుకు అధికారులు గుంట తీశారు. కానీ, పూర్తిస్థాయిలో పనులు చేయకపోవడంతో భగీరథ నీరు వృథాగా పోతున్నది. పక్కనే ఉన్న ఇండ్లు, రహదారిపైకి చేరి బురదమయంగా మారడంతో స్థానికులు ఇబ్బందిపడుతున్నారు. అధికారులు స్పందించి నీటి వృథాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.


అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

అంబేద్కర్ జీవితం భావితరాలకు ఆదర్శం

గార్ల : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనా విధానం నేటి తరానికి ఆదర్శప్రాయమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మండలంలోని పెద్దకిష్టాపురం గ్రామంలో ఎస్సీసెల్ జిల్లా కన్వీనర్ బాపనపల్లి సుందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. న్యాయవాదిగా, ఆర్థిక వేత్తగా, రాయకీయ నేతగా, సంఘ సంస్కర్తగా విభిన్న పాత్రలు పోషించిన మహానాయకుడు అంబేద్కర్ అని అన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మండల అధ్యక్షుడు దనియాకుల రామారావు, జిల్లా నాయకుడు గుండా వెంకటరెడ్డి, ప్రవీణ్‌కుమార్, భూక్యా నాగేశ్వరరావు, కట్టా శ్రీనివాస్‌రావు, మన్నెపల్లి సైదయ్య, లెనిన్, తాళ్లపల్లి కృష్ణగౌడ్, అశోక్, హతీరాంనాయక్ పాల్గొన్నారు.

కెపాసిటర్లు అమర్చుకోవాలి

పొలంబాట పట్టిన విద్యుత్ అధికారులు

గార్ల, అక్టోబర్ 27: మండలంలోని రైతులు తమ వ్యవసాయ బావుల మోటర్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలని విద్యుత్‌శాఖ డీఈ పెరుమళ్లపెల్లి విజయ్ కోరారు. విద్యుత్ శాఖ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం మండలంలోని మర్రిగూడెం గ్రామంలో విద్యుత్ సిబ్బంది రైతులతో కలిసి పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈ విజయ్ మాట్లాడుతూ.. వ్యవసాయ బావులు, బోర్లకు కెపాసిటర్లు అమర్చడం వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించారు. నాణ్యమైన విద్యుత్ అందిస్తామని, ఎలాంటి సమస్యలున్నా తమకు తెలియజేయాలని కోరారు. గ్రామాల్లో విరిగిన స్తంభాలు, లూజులైన్లను పొలంబాట కార్యక్రమంలో సరిచేస్తామన్నారు. కెపాసిటర్లు అమర్చుకుంటే మోటర్ నుంచి నీరు ఎక్కువగా వస్తుందని, విద్యుత్ ఆదా అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఈ మహేంద్రబాబు, సిబ్బంది నరేశ్, రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి..

సుమారు 50మంది బాల్యతండా వాసుల చేరిక


కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన బాల్యతండావాసులకు కండువాలు కప్పుతున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

చిన్నగూడూరు, అక్టోబర్ 27 : చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లిలో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ సమక్షంలో ఆదివారం కురవి మండలం బాల్యతండా గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. రెడ్యానాయక్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రెడ్యానాయక్ మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. ఇంటింటికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. సన్నచిన్నకారు రైతులు రైతుబంధు, రుణమాఫీ వంటి పథకాలు అందక అప్పుల పాలవుతున్నారని అన్నారు. పూర్తి స్థాయిలో సర్వే చేసి పంట నష్టపోయిన రైతులందరినీ ఆదుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రజావ్యతిరేక విధానాలు నచ్చక కొందరు కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారికి ధర్మానాయక్, భూక్యా రాములు, బదావత్ కిషన్, భూక్యా దేవ్‌సింగ్, రమేశ్, రవి, గుగులోత్ హతీరామ్, బానోత్ శంకర్, రవి, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమం లో కురవి సొసైటీ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్, నేరడ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు మల్లెపాక మధు, యూత్ నాయకుడు సందీప్, బీఆర్ఎస్ నాయకులు కొండయ్య, రాందాస్, వెంకట్, శేఖర్, జలందర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జేఏసీ కన్వీనర్ కత్తి స్వామి

స్వచ్ఛంద బంద్‌తో నిర్మానుష్యంగా మారిన గూడూరు ప్రధాన రహదారి

గూడూరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

స్వచ్ఛందంగా బంద్ పాటించిన వ్యాపారస్తులు

గూడూరు, అక్టోబర్ 27: గూడూరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని కోరుతూ ధర్మయుద్ధం పేరుతో గిరిజ నేతరుల ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో సభను నిర్వహించారు. నాన్ ట్రైబల్స్ హక్కుల సాధన కన్వీనర్ కత్తి స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సభలో గూడూరు గ్రామ పంచాయతీ నుంచి గిరిజనేతరులు వెయ్యి మందికి పైగా పాల్గొన్నారు. మండల కేంద్రంలోని వ్యాపార సంస్థల యజమానులు స్వచ్ఛందంగా తమ వ్యాపార సంస్థలను బంద్ చేసి, సభలో పాల్గొన్నారు. సభాధ్యక్షుడు కత్తి స్వామి, వివిధ పార్టీల మండల అధ్యక్షులు, ఇతర బాధ్యులు, కుల సంఘాల బాధ్యులు మాట్లాడుతూ.. గూడూరు మండలం గతంలో తాలూకాగా కేంద్రంగా ఉందని, గూడూరు అభివృద్ధి చెందాలంటే రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలన్నారు. తాము షెడ్యూల్డ్ చట్టాలు, 1/70 చట్టాలకు వ్యతిరేకం కాదన్నారు. తమకు తమ పూర్వీకుల నుంచి గూడూరులో భూములున్నాయని, అప్పుడు తమ ప్రాంతంలో ఏజెన్సీ చట్టం లేదని, తమ ఆస్తులు, వ్యాపారాలకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలుపార్టీల ప్రతినిధులు, జేఏసీ కో కన్వీనర్లు, వివిధ కుల సంఘాల పెద్దలు, గూడూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కాగా, సభ ప్రారంభమైనప్పటి నుంచి కొంత గందరగోళ పరిస్థితి ఏర్పడింది. సభకు అనుమతి లేదని నిర్వాహకులను పోలీసులు కొంతసేపు పోలీస్ స్టేషన్‌కు పిలిపించుకొని సభను రద్దు చేసుకోవాలని సూచించినట్లు కత్తి స్వామి తెలిపారు. తాము సభకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నామని, కొంత సమయం ఇవ్వాలని కోరినా పోలీసులు ఒప్పుకోలేదన్నారు. అనంతరం సభకు వచ్చిన నిర్వాహకులు కొద్దిసేపు మాట్లాడి సభకు అనుమతిలేదని, రానున్న రోజుల్లో అన్ని అనుమతులు తీసుకొని నిర్వహించుకుందామని సభను, ఇతర కార్యక్రమాలను అర్ధాంతరంగా ముగించారు.

సేవ చేయాలనే సంకల్పం గొప్పది

ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

తొర్రూరు, అక్టోబర్ 27 : సమాజానికి సేవ చేయాలనే సంకల్పం ఎంతో గొప్పదని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. ఆదివారం వెలికట్ట శివారులోని రామ ఉపేందర్ గార్డెన్‌లో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రొద్దుటూరి శంకర్ వైభవం ప్రాంతీయ సదస్సు, ప్రొద్దుటూరి సేవా పురస్కారాల కార్యక్రమంలో ఆమె ముఖ్యతిథిగా పాల్గొని మాట్లాడారు. వాసవీ క్లబ్ చేస్తున్న సేవలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ ప్రతినిధులు ప్రొద్దుటూరి గౌరీశంకర్, చిదురాల చంద్రయ్య, కృష్ణమూర్తి, బిజ్జాల అనిల్, మచ్చ సోమయ్య, ప్రొద్దుటూరి సరిత, వల్లాల పృథ్వీరాజ్, అనిల్‌కుమార్, విజయసోమన్న, గార్లపాటి శ్రీనివాస్, సంతోష్, జ్ఞానేశ్వర్, కిశోర్‌కుమార్, చీదర మహేశ్, వెంకటేశ్వర్లు, వెంకన్న, సురేశ్, లింగమూర్తి, రాము, రాంబాబు, గాయత్రి, సాయితేజ పాల్గొన్నారు.

వెలికట్టలో రామ ఉపేందర్ గార్డెన్స్‌లో జరిగిన వాసవీ క్లబ్ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమంలో చిన్నారులతో ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

కేంద్రమంత్రిని కలిసిన దైద వెంకన్న

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 27 : హైదరాబాద్ బర్కత్‌పుర క్యాంపు ఆఫీస్‌లో ఆదివారం బొగ్గుగనుల శాఖ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 32 సంవత్సరాలుగా సేవా రంగంలో ఉన్నానని, 16 సంవత్సరాల నుంచి మొక్కలను నాటుతూ, వాటిని సంరక్షిస్తున్నట్లు తెలిపారు. తన కుటుంబం సైతం మొక్కల సంరక్షణలో ఉందని, ప్రభుత్వం సాయం అందించి ఆదుకోవాలని కేంద్రమంత్రిని కోరారు.ఆయన సేవలను మెచ్చుకొని సన్మానించారు.

దైద వెంకన్నను సన్మానిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నర్సింహులపేట : కొమ్ములవంచ గ్రామానికి చెందిన ఎర్రుగొండ యాకయ్యకు బీఆర్ఎస్ నాయకుడు ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేశారు. యాకయ్య ఆరోగ్యం బాగాలేకపోవడంతో వైద్యఖర్చుల నిమిత్తం ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ సహకారంతో రూ.25,500 చెక్కు మంజూరైందని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.


సీఎం సహాయ నిధి చెక్కు అందిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి

బాధిత కుటుంబాలకు పరామర్శ

డోర్నకల్, అక్టోబర్ 27: బొడ్రాయితండాలో బానోత్ రాంబాబుకు చేతికి గాయం కాగా, విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ ఆదివారం పరామర్శించారు. అదేతండాకు చెందిన తేజావత్ ద్వాలి కుటుంబాన్ని, కిడ్నీ సమస్యతో బాధపడుతున్న తేజావత్ సంతును పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బానోత్ వెంకన్న, మాజీ ఉప సర్పంచ్ తేజావత్ భాస్కర్, భాషా, మంగ్యా, వెంకన్న, నరేశ్, ప్రమీల, సరోజ పాల్గొన్నారు.

రెడ్యా పరామర్శ

చిన్నగూడూరు : ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన జక్కుల భాగ్యమ్మ గుండెపోటుతో మృతిచెందగా, విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆదివారం నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కొమురెల్లి, సత్యం, వెంకన్న, యాకన్న, రవి, అనిల్, మల్లయ్య పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

దంతాలపల్లి, అక్టోబర్ 27 : అమరవీరుల ఆశయ సాధన కోసం వచ్చే నెల ఒకటి నుంచి 9 వరకు నిర్వహించనున్న అమరవీరుల స్మారక సభలకు సంబంధించిన కరపత్రాలను ఆదివారం మండలంలోని పెద్దముప్పారం, కుమ్మరికుంట్ల గ్రామాల్లో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు రాజేశ్వర్‌రెడ్డి, యాకయ్య మాట్లాడుతూ.. పేదలపై సాగుతున్న దోపిడీ, అణచివేత, వివక్షకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో అమరులైన వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాములు, వెంకన్న, యాకన్న, శ్రీను, ప్రవీణ్, కొమురయ్య, గంగయ్య, మధు పాల్గొన్నారు.

విజేత టీమ్‌కు ట్రోఫీని అందజేస్తున్న ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్

అమరుల త్యాగాలను స్మరించుకోవాలి

ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 27 : పోలీస్ అమరుల త్యాగాలను స్మరించుకోవాలని ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ అన్నారు. పోలీస్ అమరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం పట్టణ శివారులోని శనిగపురం మైదానంలో ఫ్రెండ్లీ క్రికెట్ పోటీలను నిర్వహించారు. మొదటగా తొర్రూరు సబ్ డివిజన్ పోలీస్ టీమ్, పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఏఆర్‌టీమ్ పోటీ పడగా, ఏఆర్‌టీమ్ విజయం సాదించిందని, రెండో మ్యాచ్ మానుకోట సబ్ డివిజన్, ఆల్ వింగ్స్ టీమ్‌తో జరగగా, ఆల్‌వింగ్స్ టీమ్ విజేతగా నిలిచిందన్నారు. ఇక ఫైనల్‌లో ఆల్ వింగ్స్ టీమ్, ఏఆర్‌టీమ్ తలపడగా ఏఆర్‌టీమ్ విజేతగా నిలిచిందని పేర్కొన్నారు. గెలుపొందిన జట్టుకు ఎస్పీ ట్రోఫీ అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐలు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు బీసీ కులాల సమావేశం

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 27 : కలెక్టరేట్‌లోని బీసీ సంక్షేమ కార్యాలయంలో సోమవారం బీసీ కులాల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని కులాల సమస్యలు, సామాజిక పరమైన అంశాలపై చర్చ జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 2.00 గంటలకు జరిగే ఈ సమావేశానికి బీసీ కులాల ప్రతినిధులు తప్పని సరిగా హాజరుకావాలని పేర్కొన్నారు.

తాళం పగులగొట్టి ఇంట్లో చోరీ

2 తులాల బంగారం, 10 తులాల వెండి అపహరణ

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 27 : ఇంటి తాళం పగులగొట్టి బంగారు, వెండి ఆభరణాలను చోరీ చేసిన ఘటన పట్టణంలో ఆదివారం జరిగింది. బాధితుడు కేలోత్ కిషన్ కథనం ప్రకారం.. మహబూబాబాద్ పట్టణం బీసీ కాలనీలో నివాసముంటున్న కేలోత్ కిషన్ ఆదివారం ఉదయం ఇంటికి తాళం వేసి తన భార్యతో కలిసి బట్టల దుకాణానికి వెళ్లారు. గంట తర్వాత ఇంటికి వచ్చే సరికి ఇంటితాళం పగులగొట్టి ఇంట్లో ఉన్న 2 తులాల బంగారం, 10 తులాల వెండి, రూ.35వేల నగదు అపహరించారు. చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ కూడ బెట్టుకున్న నగలు, డబ్బును దొంగలు ఎత్తుకెళ్లారని, పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు.

ఉపాధ్యాయుల ఆశలపై నీళ్లు

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 27:కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆశలపై నీళ్లు చల్లిందని టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు భిక్షపతి అన్నారు. ఆదివారం పట్టణంలోని కంకర బోర్డ్ స్కూల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల మ్యానిపెస్టోలో ఒక విధంగా చెప్పి, అధికారంలోకి వచ్చాక మరోలా చేస్తున్నదని, ఇచ్చిన హామీలపై కాలయాపన చేస్తున్నదన్నారు. వెంటనే ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులను విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రవీందర్, బాబురావు, నగేశ్ పాల్గొన్నారు.

ఏక్ పోలీస్ విధానం అమలు చేయాలి

కేసముద్రం, అక్టోబర్ 27 : ఒక్కటే రాష్ట్రం, ఒక్కటే పోలీస్ విధానాన్ని అమలు చేయాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. పోలీస్ బెటాలియన్‌కు చెందిన వారి కుటుంబ సభ్యులు రోడ్డుపైకి వచ్చి నిరసన చేపట్టడం బాధాకరమన్నారు. కుటుంబాలకు దూరం చేసేలా డ్యూటీలు వేయడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రాజకీయాలకతీతంగా సమస్యను పరిష్కరించాలన్నారు. హక్కుల కోసం ప్రశ్నిస్తున్న పోలీస్ బెటాలియన్ ఉద్యోగుల సస్పెన్షన్ ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

దంతాలపల్లి, అక్టోబర్ 27 : రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన ఘటన మండలంలో ఆదివారం రాత్రి జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. నర్సింహులపేట మండలం వంతడపుల గ్రామానికి చెందిన నరేశ్ తన బైక్‌పై దంతాలపల్లికి వెళ్తుండగా మండలంలోని బీరిశెట్టిగూడెం వద్ద బాటసారిని తప్పించబోయి కింద పడడంతో నరేశ్ తలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు అతడిని దవాఖానకు తరలించారు.

కుక్కల దాడిలో ఏడు గొర్రెలు మృతి

మరిపెడ, అక్టోబర్ 27 : కుక్కల దాడిలో ఏడు గొర్రెలు మృతి చెందిన ఘటన మండలంలోని వెంకంపహాడ్ గ్రామంలో ఆదివారం జరిగింది. బాధితుడు బుర్ర రవి కథనం ప్రకారం.. రవి తన గొర్రెల మందను సాయంత్రం ఇంటికి తీసుకొస్తుండగా ఒక్కసారిగా కుక్కలగుంపు దాడి చేసింది. ఏడు గొర్రెలు మృతి చెందాయి. వాటి విలువ సుమారు రూ.60వేలు రవి తెలిపాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరాడు.

నర్సింహులపేట ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ

నర్సింహులపేట, అక్టోబర్ 27 : మండల ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఎర్రనాగి వెంకన్న, ఉపాధ్యక్షులుగా సలుగు ఆనంద్, భూక్యా రమేశ్, ప్రధాన కార్యదర్శిగా కోల యాకన్న, కోశాధికారిగా చలిమిల్ల గణేశ్, సహాయ కారదర్శిగా ఉంగురాల సమ్మయ్య, గౌరవ అధ్యక్షుడిగా గడ్డి యాకయ్య, గౌరవ సలహాదారులుగా ఉపేందర్, శ్రీనివాస్, నాగేశ్వర్‌ను ఎన్నుకున్నారు.

దంతాలపల్లిలో..

దంతాలపల్లి, అక్టోబర్ 27 : దంతాలపల్లి మండల ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఎర్రబోయిన మురళి, ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల విజయ్, ఉపాధ్యక్షుడిగా భూతం రమేశ్, కోశాధికారిగా గుగులోత్ రవి, సహాయ కార్యదర్శిగా పడిదం నరేందర్, ప్రచార కార్యదర్శిగా ఏరుకొండ సాయితోపాటు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మృతుడి కుటుంబానికి సాయం

నెల్లికుదురు : మండల కేంద్రానికి చెందిన అలువాల రాజు ఇటీవల మృతి చెందాడు. రాజుతో కలిసి 200-2003లో పదో తరగతి, ఇంటర్ చదివిన స్నేహితులు కలిసి రాజు భార్య సుజాతకు ఆదివారం రూ. 40వేల ఆర్థికసాయం చేశారు. రాజు కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు అశోక్, దేవులపల్లి సునిల్‌కుమార్, అలువాల సైదులు, రాణి, బిస్మిల్లా, శంకర్ పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

మాట్లాడుతున్న సీఐ రవికుమార్

గార్ల, అక్టోబర్ 27: దీపావళి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలో ఏర్పాటు చేసే పటాకుల షాపులు పోలీసుల నిబంధనల మేరకు, ఆర్డీవో అనుమతితో అమ్మకాలు జరుపుకోవాలని గార్ల, బయ్యారం సీఐ రవికుమార్ అన్నారు. ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పటాకుల దుకాణా యజమానులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జన సంచారంలేని స్థలంలో, గ్రామ పంచాయతీ, పోలీస్ అధికారుల పరిశీలన అనంతరం చలాన్ కట్టి అనుమతులు తీసుకోవాలని సూచించారు. లైసెన్స్‌లు లేని షాపుల యజమానులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్సై జీనత్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★హైదరాబాద్ & తెలంగాణ జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ ITI చదివిన ఎల్క్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 9177333978.
WGL-NT-98842

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

భక్తి భావాన్ని అలవర్చుకోవాలి

బయ్యారం, అక్టోబర్ 27 : ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలని అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర అధ్యక్షుడు టీవీ పుల్లం రాజు అన్నారు. మండల కేంద్రంలోని కోదండ రామచంద్రస్వామి ఫంక్షన్ హాల్‌లో ఏబీవీపీ రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సామూహిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పుల్లంరాజు మాట్లాడుతూ... అయ్యప్పస్వామి మాల ధరించి శబరిమలకు వెళ్లిన స్వాములు భక్తులకు అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో ఎరిమేల నుంచి పంబ వెళ్లే మార్గమధ్యంలో అన్నదాన మందిరం నిర్మించినట్లు తెలిపారు. శబరిమలలో దేవాలయం తెరిచి ఉన్న సమయంలో ప్రతిరోజూ భక్తులకు అన్నప్రసాద వితరణ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి కర్కా సిద్దు, మూడ శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ.. సంస్థ నిర్వహించే అన్నదాన కార్యక్రమాలకు చేయూత, సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం సమావేశంలో పెద్దినేని వెంకటేశ్వరరావును మహబూబాబాద్ జిల్లా గౌరవ అధ్యక్షుడిగా నియమించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి దుశెట్టి భాస్కర్, ఉపాధ్యక్షుడు ఏడుకొండలు, నల్ల గురవయ్య, రాష్ట్ర పీఆర్‌వో సాగర్‌గౌడ్, కార్యవర్గ సభ్యులు బలుసు రాము, జిల్లా అధ్యక్షుడు గుండగాని ఉప్పలయ్య, కార్యదర్శి బండికట్ల శ్రీనివాసాచారి, కోశాధికారి బెల్లంకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పుల్లంరాజు

హామీలు అమలు చేసే వరకు పోరాటం

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 27 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన పేదలకిచ్చిన హామీలు అమలు చేసే వరకు సీపీఎం పార్టీ పోరాడుతుందని జిల్లా నాయకుడు సమ్మెట రాజమౌళి అన్నారు. ఆదివారం పట్టణంలోని గాంధీ పురం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ అనేక హామీలు, అధికారంలోకి వచ్చాక వాటిని గాలికొదిలిందన్నారు. సంవత్సర కాలంలోనే కాంగ్రెస్‌పార్టీపై ప్రజలకు నమ్మకం పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పలయ్య, లింగయ్య, నరసయ్య పాల్గొన్నారు.

కిష్టతండాలో ఆకుపచ్చ రంగులోకి మారిన మురుగు నీరు

పారిశుధ్యంపై పట్టింపేది..?

- వలిగొండ-తొర్రూరు ప్రధాన రహదారి పక్కన నిలిచిన మురుగు నీరు
- దోమల బెడదతో స్థానికుల ఇబ్బందులు

పెద్దవంగర, అక్టోబర్ 27 : మండలంలో కిష్టతండా గ్రామపంచాయతీలో పారిశుధ్యం లోపించింది. కిష్టతండాలో వలిగొండ-తొర్రూరు ప్రధాన రహదారికి పక్కనే ఉన్న నివాసగృహాల వద్ద కాల్వలో ఆకుపచ్చ రంగులోకి మారిన మురుగు నీరు నిలిచి దుర్వాసన వెదజల్లుతున్నది. ముక్కు పుటాలదిరేలా కంపుతోపాటు దోమల బెడదతో వ్యాధుల బారిన పడుతున్నామని స్థానిక ప్రజలు వాపోతున్నారు. గ్రామ ప్రత్యేకాధికారులు, పంచాయతీ అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని తండావాసులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిలిచిన మురుగునీటిని తొలగించి, తమను కాపాడాలని కిష్టతండావాసులు కోరుతున్నారు.